## పబ్లిక్‌గార్డెన్‌లో జీవవైవిధ్యంపై అవగాహన

హనుమకొండ చౌరస్తా, మే 29 : అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ సంస్థ ఆధ్వర్యంలో పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణం వద్ద నిర్వహించిన అటవీ, సేంద్రియ, దేశీయ విత్తన, ఫల, సంత అందరినీ ఆకట్టుకుంది. పర్యావరణవేత్త, ఆచార్యుడు రతన్‌సింగ్, జేవీవీ రాష్ట్ర బాధ్యులు లక్ష్మారెడ్డి, సీనియర్ పర్యావరణవేత్త సుదర్శనరెడ్డి, కాకతీయ పాలక మండలి సభ్యురాలు అనితారెడ్డి, మండల పరశురాములు, ఆచార్య రామేశ్వర్, పొన్నాల రామ్మోహన్, పెండ్లి ఉపేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, గ్రామభారతీ నాగభూషణం, జగదీశ్‌ప్రసాద్, మహర్షి గోశాల రమేశ్, అరసం బ్రహ్మచారి మొక్కలు నాటి కాపాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం రతన్‌సింగ్ కరపత్రాలు, పెండ్లి ఉపేందర్ బట్ట సంచులు, మహర్షి గోశాల రమేశ్ పిచ్చుక గూళ్లు, రమేశ్ అలంకరణ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం, వెంకటేశ్వరరావు, రెహ్మాన్, శ్యాం, రవీందర్, సుధాకర్, రచితా అగర్వాల్, రాములు, కేశవరావు, మ్యాజిక్ కల్యాణ్, జ్యోతి, జీవవైవిధ్య మండలి జిల్లా సమన్వయకురాలు అన్నమనేని లక్ష్మి పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికే డెయిరీ ఏర్పాటు

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

హనుమకొండ, మే 29 : పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహా జనసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముల్కనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ(ఎన్‌డీడీ) సహకారం ఉంటుందన్నారు. కలెక్టర్ ప్రావీణ్య, సత్యశారత, డీఆర్‌డీవోలు మేన శ్రీను, కౌసల్యాదేవి, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ అధికారులు లత, సుందర్‌రావు పాల్గొన్నారు. అలాగే పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, మహిళా నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం, నేచురల్ ఫార్మింగ్‌పై నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్, జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా, వీ-హబ్, వ్యవసాయ అధికారులతో కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారదతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు.

## హక్కుల సాధన పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

హనుమకొండ, మే 29 : ఉద్యోగులు హక్కుల సాధన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు అన్నారు. టీజీవో సీనియర్ నాయకుడు, పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దాసరి మురళీధర్‌రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ గురువారం హనుమకొండలోని మయూరి గార్డెన్స్‌లో టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్‌మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. వరంగల్, హనుమకొండ జిల్లాల అధికారులు మురళీధర్‌రెడ్డిని సన్మానించారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, టీజీవో రాష్ట్ర కోశాధికారి ఉపేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, కారం రవీందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి కృష్ణారెడ్డి, టీజీవో నాయకులు శ్రీనివాస్, టీజీవో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫణికుమార్, కోల రాజేశ్, ఆస్నాల శ్రీనివాస్, కిరణ్, హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ నేతలు ఆకుల రాజేందర్, సోమయ్య, ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, దాస్యానాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల జోలికి వెళ్లొద్దు

- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం
- కార్మిక భవనం కట్టితీరాల్సిందే..
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్



వినయ్‌భాస్కర్‌ను కలిసి గోడు వెల్లబోసుకుంటున్న హనుమకొండ చౌరస్తా చిరువ్యాపారులు

హనుమకొండ చౌరస్తా, మే 29 : కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుతానని, వీధి, చిరువ్యాపారుల జోలికి వెళ్లొద్దని కాంగ్రెస్ నేతలకు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ హెచ్చరించారు. చిరు వ్యాపారుల హక్కులను కాలరాయొద్దని, చట్టంతో పాటు వారికి హక్కులు ఉన్నాయని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ కార్మిక విభాగం మాజీ అధ్యక్షుడు ముత్తోజు సత్యనారాయణ రావు సంస్మరణ కార్యక్రమాన్ని కార్మిక మాసోత్సవాల్లో భాగంగా గురువారం లష్కర్‌బజార్ హమాలీ అడ్డా వద్ద నిర్వహించారు. మొదట సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యనారాయణ తల్లి రాజేశ్వరి, భార్య నిర్మలకు ఆర్థి కసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సత్యనారాయణతో 30 ఏళ్ల అనుబంధం ఉన్నదని, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడారని గుర్తుచేశారు. ఆర్టీసీలో పని చేసినప్పుడు కార్మికుల హక్కుల సాధన కోసం కొట్లాడారన్నారు. కాంగ్రెస్ మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో కార్మికుల జీవితాలు ఆగమయ్యాయని, కార్మికులు, కర్షకుల పక్షాన బీఆర్‌ఎస్ పోరాడుతుందన్నారు. కాగా, హనుమకొండ చౌరస్తా చిరువ్యాపారులు దాస్యంను కలిసి వారి గోడు వెల్లబోసుకున్నారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకుడు గొర్రె విజయ్, కార్మిక నాయకులు నాయిని రవి, రవీందర్‌రెడ్డి, సంజీవ్, ఇస్మాయిల్, రాజు, భిక్షపతి, శివకుమార్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్ట్రీట్ లైన్‌కు తగిలిన 11కేవీ తీగలు

### షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన లైట్లు

శాయంపేట, మే 29 : స్ట్రీట్ లైన్‌కు లూజ్‌గా ఉన్న 11కేవీ విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ జరిగిన ఘటన శాయంపేటలోని బీసీ కాలనీలో గురువారం జరిగింది. దీంతో స్ట్రీట్ లైన్లు కాలిపోయినట్లు సిబ్బంది తెలిపారు. బీసీ కాలనీ బోరింగ్ వద్ద పక్కనే స్ట్రీట్ లైన్‌కు 11కేవీ తీగలు వేసినట్లు చెప్పారు. అవి లూజ్‌గా ఉండడంతో గాలికి కదులుతున్నాయని, ఈ క్రమంలో గాలులకు ఒక్కసారిగా 11కేవీ విద్యుత్ తీగలు స్ట్రీట్ లైన్‌కు తగిలి షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు లేచి 14 స్ట్రీట్ లైట్లు కాలిపోయాయి. పది రోజుల క్రితం కూడా ఇలాగే లైట్లు కాలిపోయినట్లు చెప్పారు.

## నిట్‌లో రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభం



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

హనుమకొండ చౌరస్తా, మే 29 : నిట్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'న్యూ ఫ్యూయల్స్ అండ్ అడ్వాన్స్‌మెంట్స్' అనే రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రొఫెసర్ మధుమూర్తి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన సంస్థకు 38 సంవత్సరాల పాటు అందించిన సేవలను గుర్తిస్తూ ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశారు. నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ప్రొఫెసర్లు వినోద్, మధుమూర్తి, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి రవికుమార్ ప్రారంభించారు. డైరెక్టర్ సుబుధి పరిశుభ్రమైన, సమర్థవంతమైన ఇంధన వ్యవస్థల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ సంస్థల నుంచి 100 మందికిపైగా అధ్యాపకులు, నిపుణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

### 8.5 గ్రాముల బంగారం, 2కేజీల వెండి ఆభరణాల స్వాధీనం



నిందితుడిని అరెస్ట్ చూపుతున్న పరకాల ఏసీపీ సతీశ్‌బాబు

ఆత్మకూరు, మే 29 : పెద్దాపురం గ్రామానికి చెందిన నాగబోయిన శివరాజ్ అదే గ్రామానికి చెందిన చీకటి పద్మ ఇంట్లో చోరీ చేసిన బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకొని నిందితుడిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు పరకాల ఏసీపీ సతీశ్‌బాబు తెలిపారు. శివరాజ్ ఈ నెల 25న పెద్దాపురం గ్రామానికి చెందిన పద్మ ఇంట్లో చొరబడి 8.5 గ్రాముల బంగారం, 2కేజీల వెండి వస్తువులను అపహరించుకుపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి పాత నేరస్తులను విచారించారు. ఈ క్రమంలో శివరాజ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నిజాన్ని ఒప్పుకొన్నాడు. అతడి ఇంటి పక్కన ఉన్న పొదల్లో పడేసిన బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో జరిగిన చోరీ కేసులో నేరస్తుడని చెప్పారు. కేసును ఛేదించిన హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో సీఐ సంతోశ్, ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.

**మడికొండలో బైక్‌ల దొంగ అరెస్టు..**



నిందితుడు అరెస్టు చూపుతున్న ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్

మడికొండ, మే 29 : ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న వ్యక్తిని మడికొండ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. మడికొండ శివారులోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వస్తుండడంతో ఆపి వివరాలుఅడుగగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, కొంత కాలం నుంచి బైకులను దొంగతనం చేసి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి నుంచి నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఎస్సై రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు రాంచందర్, రామనాథంను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

**గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్**

కాజీపేట, మే 29 : కాజీపేట రైల్వే జంక్షన్ పరిసరాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించి ఇద్దరి నుంచి గంజాయి స్వాధీన చేసుకొన్నారు. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే స్టేషన్ ప్రాంతంలోని పార్కు వద్ద ఎస్సై లవన్ కుమార్ సిబ్బందితో గురువారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు వీరిని తనిఖీ చేయగా, 190 గ్రాముల గంజాయి లభించిందన్నారు. నిందితులు మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం వేలాల గ్రామానికి ప్యాగ నిఖిల్, అదే జిల్లాలోని మందమర్రి మండలం దుబ్బగూడేనికి చెందిన గొర్లపల్లి రాజేశ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# అసంఘటిత కార్మికుల హక్కుల కోసం పోరాటం



కాజీపేట : లేబర్ కార్డు, ఈ శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకుంటున్న అసంఘటిత రంగాల కార్మికులు

కాజీపేట, మే 29 : అసంఘటిత రంగాల్లో పని చేసే కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం షెడ్యూల్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మిక శాఖ (ఎస్‌సీఆర్‌డీఎస్) నిరంతరం పాటుపడుతుందని ఆ సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యమడాల హనుకాంత్ అన్నారు. పట్టణంలోని ఎస్ఎస్ఎస్ కాంప్లెక్స్‌లో అసంఘటిత కార్మిక రంగాల కార్మికులకు డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆదేశానుసారం గురువారం లేబర్ కార్డులు, ఈ శ్రమ్ పోర్టల్ కార్డుల నమోదు, పంపిణీ చేశారు. కార్మికులు అనుకోకుండా ప్రమాదాల బారిన పడిడా, మరణించినా ఈ కార్డులతో కుటుంబ సభ్యులు ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ పొందొచ్చన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ అధికారి చాణిక్య మాట్లాడుతూ.. కార్మికులు లేబర్, ఈ శ్రమ్ కార్డులు తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎల్‌వో వరంగల్ రాజకుమారి, ఎస్‌సీఆర్‌డీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కదాసి సులోచన, జిల్లా అధ్యక్షుడు బందెల చందు, అజిత్, ప్రభాకర్, అవినాశ్, శారత, స్వామి, భాగ్య, సంధ్య, రజితకుమారి, స్రవంతి పాల్గొన్నారు.

**అసంఘటిత కార్మికుల బోర్డు ఏర్పాటు చేయాలి..**

ఎల్కతుర్తి : అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల విస్తృత స్థాయి సమావేశం గురువారం ఎల్కతుర్తిలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకొచ్చిందని, వాటిని రద్దు చేయాలని కోరారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ పాల్గొన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా శనిగరపు రాజయ్య, కో కన్వీనర్లుగా రాజ్‌కుమార్, యాదగిరి, సభ్యులుగా సూర్యకిరణ్, సమ్మయ్య, యాదగిరి, శ్రీకాంత్, కరుణాకర్, రాజును ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★Hnk గోపాలపూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఈస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers cont : 8790501225 and 99499 12347.

NTW-000

**CHANGE OF NAME**

My Name in Old passport MAMIDALA ANNAPOORNA W/o PRAKASH MAMIDALA R/o H. No. 1-9-965, Postal Colony, Hanamkonda 506001, Telangana state, is now changed into MAMIDALA ANNAPURNA W/o MAMIDALA PRAKASH and for all purposes.

NTW-17664

**WANTED**

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.

NT-325336

**CHANGE OF NAME**

★ I, SYED FATIMATUZUHRA (Old Name) R/o H.No. 7-7-214, Ujlibase, Alankar, HanamKonda Dist-506011, T.G, Have Changed my name SYED FATIMATUZUHRA to from SYEDA FATHIMUZZUHARA (New Name) W/o MIRZA AMJADULLAH BAIG for all future purposes.

NTW-6587

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

## దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

హసన్‌పర్తి, మే 29 : దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదైంది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. పరకాలకు చెందిన అల్లె దశరథం బుధవారం సాయంత్రం తన ద్విచక్రవాహనాన్ని రిపేరు చేయించేందుకు హనుమకొండకు వెళ్తుండగా, బైరాన్‌పల్లి గ్రామ శివారు దాటగానే పరకాలకు చెందిన జెట్టబోయిన సందీప్, రఫీక్ బైకుపై వచ్చి అడ్డగించి సందీప్ కత్తితో దశరథంపై దాడి చేశారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన ఆర్టీసీ బస్సులో దశరథం ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నాడు. బస్సు ఎక్కుతున్న క్రమంలో జేబులోంచి సెల్‌ఫోన్, పర్సు కింద పడగా, దాడి చేసిన వారే తీసుకున్నట్లు తెలిపారు. అదే బస్సులో ఎంజీఎం దవాఖానకు, అటు నుంచి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. బాధితుడు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావొద్దు

### మేయర్ గుండు సుధారాణి



వాల్వ్ మరమ్మతును పరిశీలిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, మే 29 : తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం మట్టెవాడ పాఠశాలలో వాల్వ్ మరమ్మతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాల్వ్ మరమ్మతుల నేపథ్యంలో 11, 28,29 డివిజన్లలో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పదే పదే మరమ్మతులకు వస్తున్న వాల్వ్ స్థానంలో కొత్త వాల్వ్ వేయాలన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు ప్రమాదం జరుగకుండా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈలు ముజామిల్, హబీబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ లింగమూర్తి పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

హనుమకొండ, మే 29 : ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించాలని చూస్తున్నదని, అదే జరిగేతే దేశవాప్తంగా మెరుపు సమ్మెకు వెళ్తామని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయూస్ యూనియన్ - 327 సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ హెచ్చరించారు. విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆరు నెలలుగా అక్కడి ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా శుక్రవారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో నక్కలగుట్టలోని టీజీఎన్పీడీసీఎల్ భవన్ ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేశారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణ జరిగితే పేదలే ఎక్కువగా నష్టపోతారన్నారు. నిరుద్యోగుల ఉద్యోగ అవకాశాలు కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. రూల్స్‌ను అమెండ్‌మెంట్ చేయడం ప్రజాసామ్యానికి వ్యతిరేకం అన్నారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ దేశానికే ప్రమాదమన్నారు. ఉత్తరప్రదేశ్‌లో పోరాటం చేస్తున్న ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పవర్ జేఏసీ ఎన్పీడీసీఎల్ బాధ్యుడు సామ్యానాయక్ మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్తు ఉద్యోగులపై అక్కడి ప్రభుత్వం పాశవికంగా వ్యవహరిస్తున్నదన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు మహేందర్‌రెడ్డి, జస్వంత్‌రెడ్డి, జానకీరాములు, కుమారస్వామి, మధుకర్, శ్రీకాంత్, బుచ్చయ్యగౌడ్, చిట్ల ఓదెలు పాల్గొన్నారు.

## ఆధుక సాంకేతికతో వ్యవసాయం చేయాలి

ఐనవోలు, మే 29 : రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలని మండల వ్యవసాయాధికారి సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కేవీకే మామునూరు ఆధ్వర్యంలో ఒంటిమామిడిపల్లి రైతులకు వికసిత కృషి సంకల్ప్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో, ప్రధాన శాస్త్రవేత్త సురేశ్, సాయికిరణ్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఏఈవో అనూష పాల్గొన్నారు.

## శిక్షణతో యువతకు ఉపాధి

దామెర, మే 29 : మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన శిక్షణ కేంద్రం శ్రీటెక్నాలజీస్ ఆధ్వర్యంలో గురువారం నిరుద్యోగ యువతకు పలు రంగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను స్వీకరించినట్లు వరంగల్ ఇన్‌చార్జ్ రాజేందర్ తెలిపారు. శిక్షణకు 16 మంది నిరుద్యోగులను ఎంపిక చేశామని, వీరందరికీ ఉచిత బస్సు సౌకర్యం, రూ.3వే స్కాలర్‌షిప్, వసతి, యూనిఫాం, బుక్స్ అందించి ఉత్తీర్ణత సాధించిన వారికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్‌ను అందజేస్తామన్నారు.

# విద్యార్థులకు రక్షణ కల్పించడం అందరి బాధ్యత

### డీఈవో వాసంతి

హనుమకొండ చౌరస్తా, మే 29 : రోజు రోజుకూ మానవ అక్రమ రవాణా పెరిగిపోతున్నదని, పాఠశాలల్లోని విద్యార్థులకు పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనదేనని డీఈవో వాసంతి అన్నారు. గ్రీన్‌వుడ్ పాఠశాలలో ప్రజ్వల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని కేజీబీవీ, టీజీఎంఎస్, టీఆర్ఈఐఎస్, యూఆర్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులకు 'మానవ అక్రమ రవాణా'పై రెండురోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. రెండో రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థికి మార్గదర్శకులుగా వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ జీసీడీవో సునీత, వరంగల్ జీసీడీవో ఫ్లోరెన్స్, ప్రజ్వల ఆర్గనైజేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ సురేశ్, కో ఆర్డినేటర్ రాము, కేజీబీవీ ధర్మసాగర్ స్పెషల్ ఆఫీసర్ మాధవి, కేజీబీవీ హసన్‌పర్తి స్పెషల్ ఆఫీసర్ స్వప్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

## పంచాయతీ ట్రాక్టర్‌తో మొరం తరలింపు

### ఆదాయం కోసమేనంటున్న కార్యదర్శి

శాయంపేట, మే 29 : పారిశుధ్య చర్యలకు ఉపయోగించాల్సిన ట్రాక్టర్‌తో మొరం తరలిస్తున్న ఉదంతం గట్లకానిపర్తి గ్రామంలో వెలుగులోకి వచ్చింది. పంచాయతీకి ఆదాయం వస్తుందని ట్రాక్టర్‌తో మొరం తరలిస్తున్నామని కార్యదర్శి బదులివ్వడం గమనార్హం. బుధవారం రాత్రి స్థానిక చెరువు నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం మట్టిని తరలించేందుకు కొన్ని ట్రాక్టర్లను పెట్టారు. అందులో జీపీ ట్రాక్టర్‌ను కూడా పెట్టారు. ఒక్కో ట్రాక్టర్‌కు ట్రిప్పుకు రూ.600 నుంచి రూ.900 వరకు చెల్లించినట్లు తెలిసింది. కాగా, కొందరు స్థానికులు జీపీ ట్రాక్టర్‌తో ఎందుకు మొరం తరలిస్తున్నారని ప్రశ్నించినట్లు సమాచారం. ఇంతవరకు బాగానే ఉన్నా ట్రాక్టర్ ఎన్ని ట్రిప్పులు తిరిగింది? జీపీ ట్రాక్టర్ వల్ల ఎంత ఆదాయం వచ్చింది? ఏం చేస్తున్నారన్న లెక్కలు తీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ తంతు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ విషయంపై స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌ను వివరణ కోరగా, ఇందిరమ్మ ఇళ్ల కోసం జీపీ ట్రాక్టర్‌ను వాడుతున్నట్లు చెప్పారు. పింజేరు చెరువు నుంచి మొరం తరలిస్తున్నట్లు చెప్పారు. బుధవారం రాత్రి ఒక్కరికి ఐదు ట్రిప్పులు పోసినట్లు చెప్పారు. అందరికి ఇచ్చినట్టే జీపీ ట్రాక్టర్‌కు ట్రిప్పుకు రూ.800 ఇస్తున్నట్లు చెప్పారు. జీపీకి ఆదాయం కిందనే చూపిస్తామని, గ్రామ అవసరాల కోసం ఉపయోగిస్తామని చెప్పారు. సర్పంచ్, పాలకవర్గం లేదు అని, సెంట్రల్ ఫైనాన్స్ డబ్బులు రాకపోవడంతో ట్రాక్టర్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## సురక్ష కేంద్రం సేవలపై ప్రదర్శన

నయీంనగర్, మే 29 : హనుమకొండలోని డబ్బాల జంక్షన్ వద్ద తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి అదేశాల మేరకు ఎల్ఈడీ వ్యాన్‌తో హెచ్ఐవీ, ఎస్టీఐ సంపూర్ణ సురక్ష కేంద్రం సేవలపై ప్రదర్శన నిర్వహించారు. డీఎంహెచ్‌వో అప్పయ్య హాజరై మాట్లాడారు ప్రతి ఒక్కరికి హెచ్ఐవీపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో మదన్‌మోహన్, దీప్తి, స్వప్న, మాధురి, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, రుద్రమాదేవి, పాషా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

ఆత్మకూరు, మే 29 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని టీపీస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు కోరారు. గురువారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని పోచమ్మ సెంటర్ వద్ద ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల నుంచి ప్రైవేట్ పాఠశాలలు వేలాది రూపాయల ఫీజులు గుంజుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత పుస్తకాలు, నోటు బుక్కులు, రెండు జతల యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం,రాగి జావా తదతర సౌకర్యాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు లింగారావు, చంద్రయ్య, మేరుగు ప్రసన్న, ఆనంద్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

## గోపాల్‌పూర్‌లో యోగా శిక్షణ

ఎల్కతుర్తి, మే 29 : మండలంలోని గోపాల్‌పూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద వృద్ధులు, చిన్నారులకు యోగా శిక్షణ ఇచ్చారు. ఇంటర్నేషనల్ యోగా సెలబ్రేషన్స్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ యోగాను రోజు వారీ జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ ఈశ్వర్, ఫార్మాసిస్ట్ రమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

## సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, శరీర దానం

భీమదేవరపల్లి, మే 29 : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, శరీరదానంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు 16మంది తమ నేత్ర, శరీరదానం చేస్తున్నట్లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ దళపతి ఐడీ కార్డులు, అభినందన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంగల రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కొమురెల్లి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యునానీ వైద్యశాల సందర్శన

ఐనవోలు, మే 29 : మండల కేంద్రంలోని యునానీ వైద్యశాలను వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీలాదేవి గురువారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి, వైద్య సేవల గురించి సిబ్బందికి సూచనలు చేశారు. జూన్ 21న యోగా దినోత్సవం సందర్భంగా 25 రోజుల పాటు యోగా దశాబ్ది వేడుకలను 'యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్' అనే నినాదంతో నిర్వహించాలన్నారు. ఆమె వెంట డాక్టర్లు కిరణ్‌కుమార్, భాను ప్రకాశ్, ఫార్మాసిస్ట్ శంకర్, యోగ శిక్షకులు అర్చన, నవీన్ ఉన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో రక్తదాన శిబిరం

హనుమకొండ చౌరస్తా, మే 29 : ఆర్ట్స్ కాలేజ్ వాకర్స్ అసోసియేషన్, సుబేదారి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కాలేజీ మైదానంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతి తిరుపతిరెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (హెచ్ -143) జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్‌కుమార్ ప్రారంభించారు. రక్తదానం చేసిన 110 మందికి వాకర్స్‌ను అభినందించారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజయపాల్‌రెడ్డి, వీరేందర్, శంకర్, మహేందర్, మైసయ్య, సంజీవ్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జూలై 7న కేయూ స్నాతకోత్సవం

హనుమకొండ చౌరస్తా, మే 29 : కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం జూలై 7న జరుగుతుందని పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ తెలిపారు. జనవరి 1, 2020 నుంచి మే 31, 2025 మధ్య పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ డిగ్రీ సర్టిఫికెట్లు పొందడానికి జూన్ 16లోపు రూ.1000 చెల్లించి ఆన్‌లైన్‌లో www.kuonline.co.in పేర్లు నమోదు చేసుకోవాలని, గత స్నాతకోత్సవం సందర్భంగా జనవరి 1, 2020 నుంచి ఆగస్టు 17, 2022 ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించిన వారు మళ్లీ ఫీజు చెల్లించనవసరం లేదని తెలిపారు.

## రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా దయాకర్



హనుమకొండ చౌరస్తా, మే 29 : రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అప్పిలేట్ అథారిటీ సభ్యుడిగా కేయూ కెమిస్ట్రీ విభాగం రిటైర్డు ప్రొఫెసర్ గాదె దయాకర్‌ను నియమిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. దయాకర్ వరంగల్ జిల్లా ధర్మారంలో జన్మించి, హనుమకొండలో స్థిరపడ్డారు. వర్సిటీ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. వర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా, సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. కెమిస్ట్రీ విభాగాధిపతిగా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా విధులు నిర్వర్తించారు. కాగా, దయాకర్‌ను వర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థి నేతలు అభినందించారు.

## సీపీని కలిసిన క్రైం ఏసీపీ

సుబేదారి, మే 29 : వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైం ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య గురువారం సీపీ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ సీపీ కార్యాలయంలో కలిసి మొక్క అందజేశారు.

## వంత శాతం రెవెన్యూ కలెక్షన్ చేయాలి

హనుమకొండ, మే 29 : ఈ నెలాఖరులోగా ఎల్టీ, హెచ్‌టీ రెవెన్యూ కలెక్షన్లు 100 శాతం వసూలు చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఎస్ఈలను ఆదేశించారు. శుక్రవారం నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ భవన్ కార్యాలయం నుంచి 16 సర్కిళ్ల ఎస్ఈ, డీఈ, ఎస్‌వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిళ్ల పరిధిలో డివిజన్, సెక్షన్ల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని రెవెన్యూ కలెక్షన్లు చేయాలన్నారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని సూచించారు. రైతులు మోటర్లకు కెపాసిటర్లు పెట్టుకునేలా చూడాలన్నారు. కేబుల్ ఆపరేటర్లు ఉపయోగించే విద్యుత్ స్తంభాలకు రెంటల్ వసూలు చేయాలన్నారు. ఇన్‌చార్జి డైరెక్టర్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మే 29 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూసీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు కొత్తూరు, కేయూసీ ఫస్ట్‌గేట్, ఉదయం 10 నుంచి 11గంటల వరకు లష్కర్‌బజార్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.